విశాఖ

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక



చందనస్వామికి వందనం

మే 2014

వెల రూ. 20/-

## విజేతలెవరు?





వెన్నెల సిరి



RNI No. APTEL/2012/42810 POSTAL REGISTERED No. VSP-189/2013-2015

# విశాఖ సంస్కృతి

తెలుగు మాసపత్రిక

సంపుటి : 2 సంచిక : 10 పేజీలు : 60 వెల : రూ. 20/-

డోర్ నెం. 53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13
ఫోన్ నెం. 9603076777, e-mail : visakhasamskruthi2012@gmail.com, Our Website : www.visakhasamskruthi.com

కథాచిత్రాలు : బాలి

## విషయ సూచిక


| | |
|---|---|
| వలసనేతల గండి | 5 |
| ఎన్నికల బరిలో కోటీశ్వరులు | 8 |
| రామాయణం | 10 |
| కీర్తన ఐపీఎస్ | 13 |
| తెలుగు దంపతులు (కథ) | 15 |
| కాగితం పూలు (కథ) | 19 |
| అందం వెనుక (కథ) | 22 |
| పందెం గెలవాలి (కథ) | 24 |
| భావకవి శ్రీ రాయప్రోలు | 27 |
| సైకాలజీ | 31 |
| తెలుగు భాషకు ఎన్నెన్ని హొయలో | 32 |
| సైన్స్ కాంగ్రెస్ | 34 |
| వినోదవల్లరి | 35 |
| గురుతులు | 37 |
| సిమ్లా | 40 |
| ఈ జీవితం నాది | 42 |
| ఆరోగ్యం | 44 |
| మూమెంట్స్ | 46 |
| కమనీయమైన కళ | 48 |
| సాహితీ గగనాన 'వెన్నెల సిరి' | 52 |

# ఎన్నికల పోరులో విజేతలెవ్వరో...



శిరేల సన్యాసిరావు,
ఎడిటర్

సార్వత్రిక ఎన్నికల్లో చాలామంది రాజకీయ నాయకుల తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. వీరిలో కొత్తవారితో పాటు మాజీలు, తాజా మాజీలు ఉన్నారు. కొత్తగా ఏర్పడనున్న అసెంబ్లీలో అడుగుపెట్టాలని అందరూ వువ్విళూరుతున్నారు. ఒకటి రెండుసార్లు పదవి అనుభవించినవారు ఆ మజా మళ్లీ అనుభవించాలని తహ తహ లాడుతున్నారు. ఇటీవల కొత్తగా రాజకీయాల్లో ప్రవేశించి ఎన్నికల బరిలో ఉన్నవారు కూడా అంతే ఆసక్తి కనబరుస్తున్నారు. ఈనేపథ్యంలో రాజకీయ పోరు రసవత్తరంగా మారింది. కొందరు ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్ , భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, జై సమైక్యాంధ్ర పార్టీ, లోక్‌సత్తా, కమ్యునిస్టుల తరపున ఎన్నికల బరిలో నిలుచున్నారు. కొంతమంది ఇండిపెండెంట్లుగా, రెబల్ అభ్యర్థులుగా పోటీ చేస్తూ తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఆయా రాజకీయపార్టీల ఓటు బ్యాంకుతో పాటు తమకు ఉన్న పేరు ప్రతిష్టలు తమకు విజయం చేకూరుతుందని అత్యంత విశ్వాసంతో ఉన్నారు. ఎన్నికల్లో గెలవడానికి పార్టీ నేతలు, కార్యకర్తలతో కలసి ఎలాగైన గెలిచి తీరాలని సర్వశక్తులు ఒడ్డుతున్నారు. తమదైన శైలిలో పావులు కదుపుతున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు. తాము జీవితంలో ఎప్పుడూ చేయని రకరకాల పనులను చేస్తున్నారు. ఓటర్ల ఇళ్లకు వెళ్లి వాళ్లు చేస్తున్న పనుల్లో తామూ చేయి కలుపుతున్నారు. ఏదోవిధంగా ఓటర్లను ఆకట్టుకోవాలి. ఎన్నికల్లో గెలవాలి. ఇదీ రాజకీయ ఎత్తుగడ. . నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మీకు సేవకుడిగా ఉంటాను. మీకు 24 గంటలూ అందుబాటులో ఉంటాను. మీ సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం. మీ సమస్య పరిష్కరించని పక్షంలో నన్ను నడిరోడ్డుపై నిలదీయండి. ఇలా రకరకాలుగా ఓటర్లను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.

ఎన్నికల నేపథ్యంలో ఇంటికి వచ్చిన అభ్యర్థులను ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తు న్నారు. అందరు చెప్పిన మాటలు చాలా శ్రద్దగా వింటు న్నారు. వారికి తిరిగి చక్కగా సమాధానాలు చెబుతు న్నారు. మా ఓటు మీకే వేస్తామని నమ్మబలుకుతు న్నారు. కాని ఓటరు మనోగతం వేరేగా ఉంది. ఇంతకుముందులా ఓటు వేసే పరిస్థితి కనిపించడం లేదు. ఓటు ఎవరికి వేయాలా అన్న విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తున్నారు. ఓటు హక్కు విలువ తెలుసుకున్నారు. మనం వేసే ఓటు సమాజాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో గ్రహించారు. మనం ఎన్నుకున్న నాయకుడు సమర్థవంతుడు కానిపక్షంలో జరిగే పరిణమాలు ఎలా ఉంటాయో పత్రికల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా తెలుసుకున్నారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మనం వేసిన ఓటు సద్వినియోగం అయ్యిందా... దుర్వినియోగం అయ్యిందా అన్న తేడాను ఓటర్లు గుర్తించారు. ఎందుకంటే ప్రతీ ఇంట్లో చదువుకునే వారి సంఖ్య పెరుగింది. సమాజం పట్ల అవగాహన ఏర్పడుతోంది. మన భవిష్యత్తు బాగుండాలంటే మంచి నేతను ఎన్నుకోవాలి. అప్పుడే మంచి ప్రభుత్వం వస్తుంది. అప్పుడే ప్రజలందరికి మంచి జరుగుతుంది. ఈ విషయాన్ని అన్నివర్గాల ప్రజలు గుర్తించారు. సమాజిక చైతన్యం పొందిన ఓటర్ల తీర్పులో విజేతలెవ్వరో....



# భూమిపుత్రుల రాజకీయ ఎదుగుదలకు

# వలసనేతల గండి

- ధనబలం, సెంటిమెంటుతో అధికారం కైవసం
- కొందరి నేతల కబంధహస్తాల్లో విశాఖ రాజకీయం




బి.వి.అప్పారావు

93470 39294


**తాజాగా జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో విశాఖపట్నంలో కొత్త నినాదం వినిపిస్తోంది. స్థానికులకు ఓట్లేసి గెలిపిస్తే మీకు అందుబాటులో ఉంటారు. వలసనేతలకు ఓటేసి గెలిపిస్తే మళ్లీ ఐదేళ్ల వరకు ప్రజలకు కనపడరు. స్థానికులకు అందుబాటులో ఉండరు. వారి వ్యాపారాభివృద్ధికి పదవులను ఉపయోగించుకుంటారు. అందుకే స్థానికులనే గెలిపించండి అంటూ స్థానిక రాజకీయ నేతలు, కార్యకర్తలు బాహాటంగా ఈ నినాదాన్ని ఓటర్లకు వినిపిస్తున్నారు.**

**ఈ ప్రచారాన్ని ఓటర్లు చాలా ఆసక్తిగా వింటున్నారు. దీనిపై రాజకీయంగా తీవ్రంగా చర్చ సాగుతోంది. వలస నేతలను ఓడించండి, స్థానికులను గెలిపించండి అన్న నినాదం ఎందుకు ఉద్భవించింది...ఎవరు స్థానికులు... ఎవరు వలసనేతలు... ఈ నినాదం వెనుకనున్న పూర్వాపరాలేమిటి అన్న విషయంపై విశాఖ సంస్కృతి ప్రత్యేక ప్రతినిధి కొంతమంది స్థానిక రాజకీయ నేతలతో, కార్యకర్తలతో, స్థానిక ప్రజలతో మాట్లాడారు. అందరి మనోభావాల ప్రతిస్పందనే ఈ ప్రత్యేక కథనం....**

దేశంలో ప్రాంతం ఏదైనా.... భౌగోళిక, సామాజిక, సాంస్కృతిక రంగాల్లో ప్రజలను ప్రభావితం చేసేది రాజకీయమే. ఆ రాజకీయాల్ని స్థానికేతరులు శాసించే స్థితికి చేరుకుంటే ఆ ప్రాంత ప్రజలు అనేక అంశాలలో చాలా విపరిణామాలు ఎదుర్కోవలసి వస్తుంది.

గతంలో అనేక రాష్ట్రాలలోనూ , ఇటీవలి వరకు తెలంగాణాలోనూ వేర్పాటు ఉద్యమాలు తీవ్రం కావడానికి వలసవాదులు, వలసనేతల రాజకీయ ఆధిపత్య ధోరణిలే ప్రధాన కారణం. వలసనేతల వ్యవహార శైలి ఎక్కడైనా , ఖచ్చితంగా స్థానికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది.

అయితే స్థానిక ప్రజలు , నేతల చైతన్య రాహిత్యం, ఆర్థిక బలహీనతలు, ఆసరాగా చేసుకునే వలసనేతలు తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడంలో తరచూ పైచేయి సాధిస్తుంటారు. ఏప్రాంతంలోనైనా ఎవరైనా .... ఏ ప్రాంతం వారైనా ఏరంగంలో ఎంత అభివృద్ధి సాధించినా ఆయా ప్రాంతాల స్థానికులు పెద్దగా పట్టించుకోరు. కానీ, బయట నుంచి వచ్చినవారు రాజకీయంగా తమ ప్రభావాన్ని పెంచుకుంటే మాత్రం స్థానికులలో వ్యతిరేకత రావడం కద్దు. దాని పరిణామాలు క్రమక్రమంగా ఎలా మారుతాయో ఎవరూ ఊహించలేరు.

సీమాంధ్ర ప్రదేశ్‌లో ఉత్తరాంధ్ర ముఖద్వారం గ్రేటర్ విశాఖనగరంలో , విశాఖ జిల్లాలో మూడు దశాబ్దాలుగా ఈ రాజకీయ



**ఎన్. జనార్ధనరెడ్డి**



**టి. సుబ్బరామిరెడ్డి**



**డి. పురందేశ్వరి**



**గంటా శ్రీనివాసరావు**



**పులుసు జనార్ధనరావు**



**వై.ఎస్. విజయమ్మ**

వలసాధిపత్యం కొనసాగుతున్నది. రాష్ట్రంలోని మరే ప్రాంతంలోనూ ఈస్థితి లేదు. దానికి ఈ ప్రాంత ప్రజల ఆర్థిక స్థితిగతులు, అమాయకత్వం, మంచితనమే కారణం. రాష్ట్రంలో మూడు దశాబ్దాల క్రితం సంభవించిన రాజకీయ పెనుమార్పులతో ఈ వలస రాజకీయాధిపత్యానికి శ్రీకారం జరిగింది.

ప్రారంభంలో ఓ రెండు ఆధిపత్య కులాలు ఈ అవకాశాన్ని చేజిక్కించుకోగా ... రాను రాను ఇతర కులాల వారికి అనువుగా మారింది. దాంతో బలహీన, వెనుకబడిన , స్థానిక ప్రధాన సామాజిక వర్గాలు తమ దుస్థితికి విలవిలలాడుతున్నాయి. రాష్ట్రస్థాయి రాజకీయ

పక్షాల నేతల సహకారంతో వలసనేతలు చాలా సులువుగా , స్థానిక రాజకీయ అవకాశాలను దెబ్బతీస్తున్నారు. దానికి ఆర్థికబలమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. స్థానిక సామాజిక వర్గాల నేతలకు టిక్కెట్ల కేటాయింపులో (వారెంతటి సమర్థులైనా సరే) ఆయా వర్గాల ఓట్ల లెక్కలను , రాజకీయ సమతుల్యతలను వల్లెవేసే అధిష్టాన వర్గాలు , వలసనేతల ఓట్ల పరంగా మైనార్టీ స్థితిలో ఉన్నా పట్టించుకునే స్థితి లేదు.

1983 ఎన్నికల్లో పాయకరావుపేట నుండి దేశం తరపున ఎన్నికైన గంటెల సుమన (తూ.గో.జిల్లా) తర్వాత మాత్రం మళ్లీ గెలుపొందలేకపోయారు. 1985 శాసనసభ ఎన్నికల్లో , అప్పటి స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే (1983) అయిన అప్పలనరసింహం రాజకీయంగా బలపడటం ఇష్టంలేని తెలుగుదేశం నేతలు , స్థానికేతరుడైన ఆళ్ల రామచంద్రరావుకు పెందుర్తి నియోజకవర్గంలో 'దేశం' అభ్యర్థిగా నిలిపింది. 1989 శాసనసభ ఎన్నికల్లో విశాఖ 2 నియోజకవర్గం నుండి టి.సూర్రెడ్డి (కాంగ్రెస్) , 1991 లోక్‌సభ ఎన్నికల్లో ఎం.వి.వి.ఎస్.మూర్తి (దేశం) గెలిచారు. 1989, 1991 ఎన్నికల్లో విశాఖ నుండి లోక్‌సభకు పోటీ చేసిన ఎం.వి.వి.ఎస్.మూర్తి , పార్టీ నిర్ణయంతో 1996 లోకసభ ఎన్నికల్లో పోటీకి ఎంచక్కా రాజమండ్రికి మారిపోయారు. అప్పుడు ఆయన తాను రాజమండ్రి నియోజకవర్గానికి చెందినవాడినని ప్రచారం చేసుకోవడం విశేషం.

స్థానికుడైన సీనియర్ ట్రేడ్ యూనియన్ నేత (బలమైన సామాజిక వర్గం) తనకు ఆర్థిక బలం లేదని మొర పెట్టుకోవడంతో సిపిఐ 1994 ఎన్నికల్లో పెందుర్తి నుండి పోటీకి నిలిచిన మానం ఆంజనేయులు గెలుపొందారు. (ఆర్థిక బలం ఎంతో తోడయ్యింది). 1996 , 1998 ఎన్నికల్లో విశాఖ లోకసభ ఎన్నికల్లో టి.సుబ్బిరామిరెడ్డి (కాంగ్రెస్) గెలుపొందారు. 2012 ఉప ఎన్నికల్లో నెల్లూరు లోకసభ స్థానం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీకి దిగారు. అక్కడ స్థానిక సెంటిమెంటు పనిచేయలేదు. దాంతో తిరిగి విశాఖ చేరిపోయారు. 1999 శాసనసభ ఎన్నికల్లో తన సామాజిక వర్గానికి చెందిన ఓట్లు కనీసం వంద కూడా లేకపోయిన నాటి విశాఖ 1 అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిజేపీ నేత కంభంపాటి హరిబాబు గెలిచారు.

1999 లోకసభ ఎన్నికల్లో అనకాపల్లి లోకసభ నియోజకవర్గం నుండి గంటా శ్రీనివాసరావు దేశం పార్టీ నుండి పోటీ చేసి జనరంజకనేత గుడివాడ గురునాధరావు (కాంగ్రెస్:) పై గెలిచారు. అంతకముందు ఆయన తన సొంతజిల్లా నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీకి పోటీ చేయాలని ప్రయత్నించి భంగపడిన సంగతి సర్వవిదితం. నాటి జిల్లా దేశం నేతల అనైక్యతను ఆసరగా చేసుకుని గంటా అనకాపల్లి నుండి పోటీ చేసి కేవలం ఆర్థికబలంతో, స్థానిక బలమైన సామాజిక వర్గం పేరు చెప్పుకుని గెలిచేశారు. తర్వాత కాలంలో స్థానిక నేతల మధ్య విభేదాలు, వివాదాలు తలెత్తి 2004 ఎన్నికల్లో స్థానిక నేతలందరూ దారుణంగా దెబ్బతిన్నారు.

1996 , 1998 ఎన్నికల్లో స్థానికుడైన విజయనగర సంస్థానాదీశుల వారసుడు ఆనంద గజపతిరాజు (దేశం) ను ఓడించేసిన (నాటి రాజకీయ పరిణమాలు కూడా కారణం) టి.సుబ్బిరామిరెడ్డి , 1999లో లోకసభ ఎన్నికల్లో ఎం.వి.వి.ఎస్.మూర్తి (దేశం) చేతిలో ఓటమి చెందారు. విశాఖ జిల్లాలో వివాదరహితుడు, సౌమ్యుడు , ఒకనాటి కాంగ్రెస్ అభ్యర్థిత్వానికి పోటీ లేని నేత బలిరెడ్డి సత్యారావు వంటి నేతను 2004 ఎన్నికల్లో చోడవరం నియోజవర్గం నుంచి దేశం పార్టీ అభ్యర్థిగా పోటీచేసిన గంటా శ్రీనివాసరావు ఓడించడం విషాదం.

నియోజకవర్గంలో ఒక్కశాతం కూడా తన సామాజిక వర్గం ఓట్లు లేని కాంగ్రెస్ నేత ఎస్.రంగరాజు , 2004 శాసనసభ ఎన్నికల్లో విశాఖ 2 నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచారు. విశాఖ బలహీన వర్గాలలో (యాదవ) అత్యంత ప్రజాదరణ కలిగిన పల్లా సింహాచలం (దేశం) పై గెలుపు సాధించారు. దానికి ప్రధాన కారణం రంగరాజుకు ఉన్న ఆర్థిక బలమే. 2004లో అరుకు (ఎస్.టి) నుండి గుంటూరుకు చెందిన కె.రవిబాబు (కాంగ్రెస్) 2009లో పాయకరావుపేట నుండి గొల్ల బాబూరావు (కాంగ్రెస్, పశ్చిమ గోదావరి) ఎస్.సి. నియోజకవర్గం నుండి స్థానిక నేతలపై గెలిచారు.

1994 ఎన్నికల్లో మైనార్టీ నేతగా విశాఖ 1 నుండి దేశం టిక్కెట్టు సంపాదించి , విశాఖ జిల్లా కాంగ్రెస్‌లో ముఖ్యనేత అయిన స్వర్గీయ గుడివాడ గురునాధరావుపై ఎస్.ఎ.రహమాన్ గెలుపొందారు. అదే రహమాన్ 2008లో ప్రజారాజ్యం పార్టీలో చేరిపోయి 2009 శాసనసభ ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం


తెన్నేటి విశ్వనాధం


పి.వి.జి. రాజు


డి.వి. సుబ్బారావు

పార్టీ అభ్యర్థిగా తన భార్య డాక్టర్ షిరీన్ రహమాన్‌ను పోటీకి నిలిపారు. కొన్నాళ్ళు ఉడా ఛైర్మన్ గా కూడా వ్యవహరించారు. విశాఖ పోర్టు ట్రస్టీలు, రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరక్టర్లు, వుడా ఛైర్మన్, వుడా డైరక్టర్లు వంటి నామినేటడ్ పదవులు స్థానికేతరులు తన్నుకుపోయారు.

2007 ఫిబ్రవరిలో గ్రేటర్ విశాఖకు ఎన్నికలు జరిగాయి. అంతకముందు గంగవరం పోర్టు నిర్వాసితులైన మత్స్యకారులు ఆందోళనలు చేపట్టారు. గంగపుత్రులు రాజకీయ మచ్చిక చేసుకునేందుకు గానూ ఆ ఎన్నికల్లో మేయర్ పదవిని మత్స్యకారులకు కేటాయించాలని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే గ్రేటర్ విశాఖ పరిధిలోని విశాఖ భూమిపుత్రులు మెజార్టీ జనాభా కలిగిన వాడబలిజలకు కానీ, జాలర్లు (గంగపుత్రులు) లకు కానీ మేయర్ పదవిని కేటాయించలేదు. మత్స్యకారుల్లో మైనార్టీగా ఉన్న అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన వలసనేత (తూ.గో.జిల్లా) కు మేయర్ పదవి కట్టబెట్టిన నాటి కాంగ్రెస్ పెద్దలు, స్థానికులైన గంగపుత్రులకు మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారు. ఈ పాపంలో స్థానిక నేతలు ప్రధాన పాత్ర పోషించడం విషాదం. పైగా మేయర్‌గా ఎన్నికైన పులుసు జనార్ధనరావు తర్వాత

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Visakha+Samskruthi+May+2014**

* * *